సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2261 0835
ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

అక్టోబర్ 03, 2018

**ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు నగదు జరిమానా విధింపు.**

భారతీయ రిజర్వు బ్యాంకు సెప్టెంబర్ 25, 2018 తేదీనాటి ఆర్డర్ ద్వారా ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ (ఆ బ్యాంక్) పై, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 19(2) ను ఉల్లంఘించినందులకు మరియు (అ) సెంట్రల్ రిపోజిటరీ అఫ్ ఇన్ఫర్మేషన్ ఆన్ లార్జ్ క్రెడిట్స్ (CRILIC) పై డేటా ను రిపోర్టింగ్ చేయడం (ఆ) RBS క్రింద అంచనా వేయడానికి ఆర్బీఐకి రిపోర్టింగ్ చేయడం (ఇ) ఖాతాదార్ల ఎటియం సంబంధిత ఫిర్యాదుల పరిష్కార జాప్యానికి పరిహారం చెల్లింపు మరియు (ఈ) మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి / అక్రమ నగదు చలామణి నియమాలకు సంబంధించి ఆర్బీఐ జారీ చేసిన ఆదేశాలను అమలుచేయకపోవడం పై ఆర్బీఐ సూచనలను అమలుపరచనందుకు ₹ 50 మిలియన్ల నగదు జరిమానా విధించింది. ఇతః పూర్వం పేర్కొన్న నిబంధనలకు సంబంధించి తమ ఆదేశాలను మరియు సూచనలను అమలుపరచడంలో వైఫల్యంచెందినందులకు గాను బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, సెక్షన్ 47A (1)(c) రెడ్ విత్ సెక్షన్ 46 (4)(i) మరియు సెక్షన్ 56 నిబంధనల క్రింద రిజర్వు బ్యాంకుకు దఖలుపరచబడిన అధికారాలతో, ఈ జరిమానాను విధించడం జరిగింది.

ఈ చర్యను, నియంత్రణలు పాటించడంలో లోపాల మూలంగా మాత్రమే తీసుకోబడిందితప్ప, వారి ఖాతాదార్లతో జరిపిన ఏ లావాదేవీ లేదా ఒప్పందాల చెల్లుబడి మీద తీర్మానం చెప్పినట్లుగా భావింపరాదు.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్** అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/778**